క్లుప్తంగా

అన్ని హామీలు నెరవేరుస్తాం



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కర్నాల్‌పల్లి, కసాన్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన అన్నిహామీలు నెరవేరుస్తుందని తెలిపారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల అనంతరం మిగతా హామీల అమలు ప్రారంభమవుతాయని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి జమ్లానాయక్, సర్పంచ్ సంతోష్‌రెడ్డి, తహసీల్దార్ గియాసున్నీసాబేగం, మండలాధ్యక్షుడు నవీన్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలికల విద్యకు కృషి



సావిత్రిబాయి పూలె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నర్సాపూర్: సావిత్రిబాయి పూలె బాలికల విద్య కోసం కృషి చేశారని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. సావిత్రిబాయి పూలె జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ప్రైవేట్ కాలేజీలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలె దేశం కోసం, మహిళల కోసం చేసిన గొప్ప పనులను గుర్తు చేశారు. కార్యక్రమంలో అస్రాషాహీన్, జయమ్మ, చంద్రమణి, సుహాసిని, జబీనా సుల్తానా, వసంతరాణి, రమీజ్యోతి, విజయశ్రీ, రవి, గంగాధర్, కేవీఆర్ నాయుడు, నాగులమీరా, రమేశ్ రాజు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి అడ్మిషన్



స్కూల్‌లో బాలుడికి అడ్మిషన్ ఇప్పిస్తున్న హెచ్‌ఎం మహేశ్వర్

పాపన్నపేట(మెదక్): బడి బయట ఉన్న బాలుడిని బడిలో చేర్పించిన సంఘటన మండల పరిధిలోని బాచారంలో శుక్రవారం జరిగింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు బాచారంలో బడి బయట ఉన్న 13 ఏళ్ల బాలుడిని గుర్తించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మహేశ్వర్, టీచర్లు వీరేశం, సీఆర్పీ రాజశేఖర్ ఉన్నారు.

ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి అప్పగింత

టేక్మాల్(మెదక్): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల టేక్మాల్ మండలంలోని ఎల్లుపేటకు ప్రభుత్వ ఆస్పత్రిని మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆస్పత్రి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కృష్ణ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 21లో ఒక ఎకరం భూమిని డాక్టర్ పవన్‌కు అప్పగించారు. ఇందులో సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ మల్లేశం, ఎంపీటీసీ సురేందర్‌రెడ్డి, సర్వేయర్ మహేశ్, పీహెచ్‌ఎన్ వసంత, ఏఎన్‌ఎం కృష్ణవేణి తదితరులతో పాటూ గ్రామ నాయకులు ఉన్నారు.

ముగ్గుల పోటీలు



బహుమతులు అందిస్తున్న సభ్యులు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని ఆర్య వైశ్య భవనంలో సంక్రాంతి సందర్భంగా ఆర్య వైశ్య మహిళా సభ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి, ప్రధాన కార్యదర్శి లావణ్య, కోశాధికారి శ్యామల, పీఆర్వో మౌలిక, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు మల్లేశం, పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, వాసవీ మాత సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎనిశెట్టి అశోక్, పట్టణ కార్యదర్శి రమేశ్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేటలో దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలం వెంకట్రావ్‌పేటలో ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాపాలన ఐదు గ్యారంటీల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తెలిపారు. రైతుభరోసా రూ.15వేలు ఇంకా ఇవ్వలేదని చెప్పారు. రుణామాఫీ త్వరగా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్నాయని పెట్టుబడి సాయం త్వరగా చేయాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తనను గెలిపించిన ప్రజలకు సేవచేసి రుణం తీర్చుకుంటానన్నారు. అధికారులు ఓపికతో ఉండాలని ప్రజలపై దురుసు ప్రవర్తన వద్దని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారి గ్రామానికి రావడంతో సర్పంచ్ నజీయ ఉన్నీసబేగం సునీతారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీటీసీ సాజిదాబేగం, నాయకులు సలీం, కుతుబొద్దీన్, రామానుజం, కిషోర్‌గౌడ్, అశోక్‌గౌడ్, రాజు, దొంతుల దుర్గయ్య, సంజీవ్, నర్సింగారావు, సంతోశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్, తునికి, వెంకట్రావ్‌పేట, వెంకటాపూర్(ఆర్) గ్రామాల్లో శుక్రవారం అధికారులు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఐదు గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్‌లు పద్మకిష్టయ్య, చంద్రశేఖర్‌గుప్తా, నజీయసలీం, ఎంపీటీసీలు స్వప్నకిషోర్‌గౌడ్, సాదియపాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): చందాపూర్‌లో..



కౌడిపల్లి(నర్సాపూర్): తిమ్మాపూర్‌లో..

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నశంకరంపేట(మెదక్): ప్రజాపాలన గ్రామసభలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ నియోజవర్గ ప్రత్యేక అధికారి జయరాజ్ కోరారు. మండలంలోని చందాపూర్, జంగరాయి, జంగరాయితండా, చందాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు జ్యోతి, రమా, రమేశ్ సాయిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తూప్రాన్: టీపీటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను మండలాధ్యక్షుడు పట్లోరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పీజీహెచ్‌ఎస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించడంతో పాటు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న టీచర్ల బదిలీలు పదోన్నతులు జరిపించాలని కోరారు. ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు సేకరించి, మెగా డీఎస్సీ వేయాలన్నారు. పదోన్నతులకు సంబంధించి టెట్‌ను మినహాయించాలని, బదిలీ అయినా ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్, జిల్లా కౌన్సిలర్ పరమేశ్వరచారి, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ప్రవీణ్, పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెస్, ఉపాధ్యాయులు లక్ష్మి, సత్తమ్మ, కరుణ, పద్మ, సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన చైర్మన్



మాట్లాడుతున్న కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు

నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధిని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ విస్మరించడని మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్ ఆరోపించారు. ఆయన పలువురు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ అధికార దాహంతో పార్టీ మారి పట్టణ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. మున్సిపాలిటీకి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సుమారు రూ.65 కోట్లు మంజూరు చేస్తే అందులో రూ.15 కోట్ల వ్యయం చేశారని, మిగిలిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టలేక పోయాడని, మురళీయాదవ్‌కు కమిషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు నర్సాపూర్‌లో పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదన్నారు. తాము మురళీపై అవిశ్వాసం నోటీసు ఇవ్వగానే పదవికి రాజీనామా చేసి గొప్పలు చెప్పుకోవడం, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాగా ఆయనను బీఆర్‌ఎస్ పార్టీ సస్పెండ్ చేసినందున అతనికి నైతిక విలువలు ఉంటే పార్టీగుర్తుపై గెలిచిన కౌన్సిలర్ పదవికి సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శాశ్వత భవనాలు నిర్మించకపోయినా.. ఉన్న పలు భవనాలు కూల్చిన ఘనత ఆయనదేనని అన్నారు. నర్సాపూర్ చెరువు నుంచి మట్టి తెచ్చి ఆర్టీసీ బస్టాండ్ కుంటలో పోసి ప్రభుత్వం నుంచి సుమారు రూ.20లక్షల బిల్లు తీసుకున్నాడన్నారు. మరోసారి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్ రాంచందర్, ప్యాక్స్ చైర్మన్ రాజుయాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, ప్రసాద్, నగేశ్, సాగర్, నాగరాజుగౌడ్, రాకేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, శ్రవణ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోచమ్మ ఉత్సవాలు



సికింద్లాపూర్‌లో బోనాల ఊరేగింపు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో పోచమ్మ ఉత్సవాలు ముగిశాయి. దాతల సాయంతో గ్రామ దేవతల ఆలయాలను పునర్నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రతిష్ఠ మహోత్సవ పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి గ్రామస్తులు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీ పాలకవర్గం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

భూ అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కర్ణాకర్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొంతన్‌పల్లిలో భూ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు చింతల కర్ణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొంతన్‌పల్లి గ్రామంలో బాధిత రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పలువురు రైతులకు సంబంధించి భూములను పలువురు ఆక్రమించుకొని అసలైన రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇదే విషయంపై రైతులు శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో రెవెన్యూ సిబ్బందిపై ఆందోళన చేసిన విషయం గుర్తు చేశారు. భూ సమస్యలపై స్పందించాల్సిన రెవెన్యూ సిబ్బంది అక్రమార్కులకు వత్తాసుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించాడు. గ్రామ పరిధిలోని కుంటలు, పానాది రోడ్డుని సైతం ఆక్రమించారని దీనిపై జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

ప్రజాపాలన ఫ్లెక్సీలో పీఎం ఫొటో పెట్టరా?

అధికారులతో బీజేపీ నాయకుల వాగ్వాదం



అధికారులను ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజాపాలన గ్రామసభల్లో ఫ్లెక్సీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫొటో ఎందుకు పెట్టరని బీజేపీ నాయకులు అధికారులను ప్రశ్నించారు. మండలంలోని తునికి, వెంకట్రావ్‌పేట, వెంకటాపూర్(ఆర్)లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. కాగా ఆయా గ్రామాల్లో ప్రజాపాలన ఫ్లెక్సీలో పీఎం ఫొటో ఎందుకు పెట్టడంలేదని ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులును గ్రామ బీజేపీ నాయకులు ప్రశ్నించారు. కాగా గ్రామ సభలో ఇతర నాయకులు ఫొటోలు పెట్టేందుకు ప్రభుత్వ అనుమతి లేదన్నారు. దీంతో అధికారులు, బీజేపీ నాయకులకు వాగ్వాదం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం రూ.3లక్షలు మంజూరు చేస్తుందని అలాంటప్పుడు పీఎం నరేంద్రమోదీ ఫొటో పెట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సభ ప్రాంగణం కాకుండా వేరే చోట ఫ్లెక్సీ పెట్టుకోవాలని అధికారులు, పోలీసులు నచ్చచెప్పారు.

సమాచారంలేదని..

మండలంలోని తునికి గ్రామసభలో సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా గ్రామసభను ఎలా నిర్వహిస్తారని సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ మానిక్యరెడ్డి ఎంపీడీఓ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. కాగా సర్పంచ్‌కు పంచాయతీ కార్యదర్శి సౌజన్య సమాచారం ఇవ్వగా బంధువులు మృతి చెందడంతో సభకు రానని చెప్పడంతో సమావేశం ప్రారంభించామని చెప్పారు. గ్రామసభ విషయం గ్రామస్తులందరికీ చెప్పామని అనవసరంగా గొడవ చేయొద్దని అధికారులు సూచించారు. అనంతరం గ్రామసభను ప్రశాంతంగా నిర్వహించారు.

టేక్మాల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ధనుంజయ



ధనుంజయను సన్మానిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

టేక్మాల్(మెదక్): మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కుమ్మరి ధనుంజయను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షుడిగా కొండ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కంకర బీరప్ప, ఉపాధ్యక్షులుగా కుమ్మరి నాగరాజు, పులి రాజేశ్, కార్యదర్శులుగా కుమార్, నర్సింలు, ముఖ్య సలహాదారులుగా పులిసత్యం, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, కోశాధికారిగా టి.నర్సింలు, సభ్యులుగా రాజు, నవీన్, సుధాకర్, వసంత్, నాగరాజు, రాజు, సాయిబాబా, రవీందర్, యేసు, శ్రీనివాస్, రాజేశ్, రామకృష్ణ, ఆసీఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిమ్మ రమేశ్, మండల కోఆప్షన్ సభ్యులు మజహర్‌లు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

మంత్రిని కలిసిన ధనుంజయ

నూతనంగా ఎన్నికైన టేక్మాల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి ధనుంజయ, కార్యవర్గ సభ్యులు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని సన్మానించగా, అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్మంలో పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు మజ్జహర్, టేక్మాల్ మండల నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులు రమేశ్, నర్సింలు, సత్యం, రాజు, బీరప్ప, నరేందర్, భిక్షపతి, శ్రీనివాస్, కుమార్, నరేందర్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు



వెల్దుర్తి(తూప్రాన్): అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో అయోధ్య అక్షింతలను హనుమాన్ ఆలయంలో పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలోని రామమందిరంలో రాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరగనుందని, ఆ రోజున సాయంత్రం ప్రజలు ప్రతీ ఇంటి ముంగిట ఐదు దీపాలు వెలిగించి, అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. అలాగే దగ్గరలో ఉన్న రామాలయాన్ని దర్శించుకోవాలన్నారు. అక్షింతలతో పాటు దేవాలయం నమూన చిత్రపటం, ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రికలను అందజేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య రామ మందిర అక్షింతల ఊరేగించారు. ఈ సందర్భంగా అక్షింతలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అక్షింతల పంపిణీ కొనసాగుతోంది. శుక్రవారం మండల పరిధిలోని చీలాపల్లిలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. సీతారాం, రవివర్మ, వీరప్ప, సతీశ్‌గౌడ్, రాములు, సాయిరెడ్డి, విఠల్, భూంరెడ్డి పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో అయోధ్య రాముడి అక్షింతలు శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిమ్మ వాణి రమేశ్, పంతులు శ్రీనివాస్ శర్మ, సాలాపూరం రాజు, భక్తుల కిషోర్, భాస్కర్ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో అయోధ్య రామాలయ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ స్వచ్ఛంద సేవ సంఘం ఎంఆర్ ప్రతినిధి రమేశ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటింటికీ రామాలయ అక్షింతలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేశ్, సహకార సంఘం చైర్మన్ మ్యాకల పరమేశ్, గ్రామ భక్తులు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో అయోధ్య రాముడు అక్షింతల కలశాన్ని ఊరేగించారు. రంగంపేటలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు.



శివ్వంపేట(నర్సాపూర్): గుడూర్‌లో..



పెద్దశంకరంపేట(మెదక్): చీలాపల్లిలో ..



టేక్మాల్‌లో ..



చేగుంట(తూప్రాన్): రుక్మాపూర్‌లో..

అయోధ్య అక్షింతల ఊరేగింపు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలో అజ్జమర్రి, బండపోతుగల్ గ్రామాల్లో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాన్ని ఘనంగా ఊరేగించారు. గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులు రామకీర్తనలు, జైశ్రీరామ్ నినాదాలు చేశారు. అనంతరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జమర్రి సర్పంచ్ పరశురాంరెడ్డి, భజన భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అజ్జమర్రిలో అక్షింతల కలశాన్ని ఊరేగిస్తున్న సర్పంచ్

శిలాఫలకం లేకుండా ప్రారంభిస్తారా ?

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో శివ్వంపేటలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ లైట్లను సీఎం, ఇన్‌చార్జి మంత్రి పేరిట శిలాఫలకం లేకుండా ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం రాత్రి శివ్వంపేటలో ఎల్‌ఈడీ లైట్లను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రారంభించారు. దీనికి సంబంధించి వారు మాట్లాడుతూ.. ప్రొటోకాల్ పాటించకుండా లైట్లను ఎలా ప్రారంభిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్‌గుప్తా, జంగం వెంకటేశ్, శ్రీనివాస్‌గౌడ్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. సమస్యలపై సంఘం పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు. నాయకులు పాండు, సత్యనారాయణ, సిద్ధి రాములు,రాములు, శివప్రసాద్, సత్యనారాయణ, శివప్రసాద్, మండల బాధ్యులు మనోహర్, పెంటాగౌడ్ పాల్గొన్నారు.

ముందుకు సాగని మనబడి పనులు



శేరిపల్లి జెడ్పీపాఠశాలలో పిల్లర్స్ స్థాయిలో నిలిచిన డైనింగ్‌హాల్ పనులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో మనబడి పనులు ముందుకు సాగడం లేదు. జెడ్పీపాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం డైనింగ్‌హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ పిల్లర్స్ వరకు పనులు చేసి, పనులు నిలిపివేశాడు. అధికారులు స్పందించి వెంటనే పనులను ముందుకు సాగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అధికంగా రసాయన ఎరువులు వాడొద్దు

మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ



జీవన ఎరువుల తయారీని వివరిస్తున్న ఏఓ

రామాయంపేట(మెదక్): అధికంగా రసాయనిక ఎరువుల వాడొద్దని, దీంతో భూమిలో చౌడు పెరిగి సమతుల్యం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోనాపూర్ చిన్నతండాలో రైతులకు ఎరువుల వినియోగం విషయమై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దీనితో పాటు భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి క్రమంగా తగ్గిపోతుందన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉండేలా తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో జీవన ఎరువుల తయారీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్, ఉదయ్, శ్రీకాంత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.